తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
05 మే 2024
పేజీలు : 08
Follow :

# నా జన్మంతా సేవ చేసినా మీ రుణం తీరదు..!



**కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టులోగా 2లక్షల రైతు రుణమాఫీ చేసి పాలమూరు రైతుల రుణం తీర్చుకుంటా**



## గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా..ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా పాలమూరులో కాంగ్రెస్‌ను ఓడించలేరు

**వనపర్తి బ్యూరో మే 04 (జనం సాక్షి)**

కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టులోగా 2లక్షల రైతు రుణమాఫీ చేసి పాలమూరు రైతుల రుణం తీర్చుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తకోట లో నిర్వహించిన కార్నర్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా.. ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా పాలమూరులో కాంగ్రెస్ ను ఓడించలేరని, నా జన్మంతా ఈ ప్రాంతానికి సేవ చేసినా మీ రుణం తీరదన్నారు.అమెరికాలో చదువుకునో, వారసత్వ రాజకీయలతోనో నేను మీ ముందుకు ముఖ్యమంత్రిగా రాలేదని,నేను చదువుకుంది వనపర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లోఅని గుర్తు చేశారు.ఆనాడు చిన్నారెడ్డి గెలుపు కోసం రాతలు రాసినవాన్ని,మీ ఆశీర్వాదంతోనే ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యి 150 రోజులు కాకముందే.. కొందరు దిగిపో దిగిపో అంటున్నరని,ఈ పాలమూరు బిడ్డను ముఖ్యమంత్రి నుంచి దించడానికి ఇంకొందరు ఢిల్లీ నుంచి గొడ్డలి తీసుకుని బయలుదేరారని, ఇంకొందరు శత్రువు పంచన చేరి మనల్ని ఓడించాలని చూస్తున్నారని అన్నారు.

మిగతా8లో

# క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

- చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించే బాధ్యత మనందరిది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఎంఎస్ఎన్ కంపెనీ తరపున మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి
- క్రీడలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం కావాలి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని, మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశం రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచదర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం క్రీడా సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా మన అభివృద్ధి నినాదం తో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే అరుదైన అవకాశం మనకు లభించిందని, అన్ని రకాల క్రీడలను పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .

మిగతా8లో

# పదవులు శాశ్వతం కాదు

## మనం చేసిన అభివృద్ధి శాశ్వతం.

- ప్రజల సంక్షేమమే ఊపిరిగా జీవించిన
- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో మే04 (జనం సాక్షి)**

పదవులు శాశ్వతం కాదు.మనం చేసిన అభివృద్ధి శాశ్వతమని,ప్రజల సంక్షేమమే ఊపిరిగా జీవించినఅని, మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా నిరంజన్ రెడ్డి పెద్దగుడెం, కడుకుంట్ల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో అభివృద్ధి చేశానని నియోజకవర్గంలో సాగునీరు,చెరువుల మరమ్మత్తులు,జిల్లా సాధించి మెడికల్ కళాశాల వంటి విద్యాలయాలు,55 ప్రభుత్వ ఉన్నత కార్యాలయాలు,రోడ్ల విస్తరణ,ప్రతి గ్రామానికి శాశ్వత సాగు,మంచి నీళ్ళు అందించామని అన్నారు. గత ఎన్నికలలో చేసిన పొరపాటు చేయకుండా కెసిఆర్ బలపరచిన ప్రవీణ్ కుమార్‌కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాణిక్యం నాయకులు మాధవ్ రెడ్డి, బాలకృష్ణ, మహేశ్వర్ రెడ్డి, శివన్న, చిట్యాల రాము పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డిప్రతినిధి, మే 4(జనం సాక్షి)**



ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్‌ని భవాని చంద్ర ఎస్పీ చెన్నూరి రూపేష్ మర్యాద పూర్వకంగా శనివారం కలిసిన పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన డబ్బులను వెంటనే బాధితులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా జడ్జ్ మాట్లాడుతూ వచ్చే జాతీయ లోక్ అదాలత్ నందు జిల్లా పోలీస్ అధికారులు చొరవ చూపి అధిక మొత్తంలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ సత్యనారాయణలున్నారు.



## విద్యార్థినిని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

**శ్రీరంగాపూర్ మే 4 (జనం సాక్షి)**

శ్రీరంగాపురం టౌన్ ఎస్సీ కాలనీకి చెందిన జె.పల్లవి డాటర్ ఆఫ్ జె రవి, పెద్దమందడి బాలికల గురుకుల పాఠశాలలో చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ టౌన్ కి వచ్చిన సందర్భంగా అమ్మాయిని సన్మానించి స్వీట్ తినిపించి తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీరంగాపురం మండల్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, మండలం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య యాదవ్ టౌన్ అధ్యక్షులు గోవిందు మండల ఉపాధ్యక్షులు విష్ణు, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి, పి శ్రీనివాసులు, సురేష్, సోషల్ మీడియా రమేష్ గంగాధర్ సురేష్ బహుజన రమేష్, పెబ్బేరు మండల మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు



## మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కోహెడ మే 04 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కరీంనగర్ మంత్రి కార్యాలయంలో నారాయణపూర్ తాజా మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గౌరవేణి బాలయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోనగిరి రాములు, రెడ్డి సంఘం అధ్యక్షులు కనుగారి రాజిరెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు హరి మల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర రాజమౌళి, అలాగే ఇతరులు బండారి ఎల్లయ్య, చిల్పూరి హనుమంత రెడ్డి, బొల్లి సమ్మయ్య, బొల్లి తిరుపతి, బొల్లి శ్రీనివాస్, గౌరవేణి రాజయ్య, గౌరవేణి శ్రీను, గౌరవేణి ఆంజనేయులు, మందడి తిరుపతి రెడ్డి, అంతుగారి సహదేవ రెడ్డి,నక్క రాజు, వంగ బగవంతి,హరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మిట్టపెల్లి జనార్దన్ చారి, పున్నం రాజు, బుర్ర లింగయ్య, మెట్టు రాజు,మౌటం రమేష్, బొల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## కమలం గుర్తుకు ఓటేసి డికె అరుణమ్మను గెలిపించాలి

**కృష్ణ మే 04 (జనం సాక్షి)**



మండలం గుడెబల్లూర్ గ్రామంలో డీకే అరుణమ్మ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటింటికీ ప్రచారం చేశారు. బిజెపి నాయకులు పలువురు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మళ్ళీ మూడో సారిగా ప్రధాని నరేంద్ర మోడీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు, సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ విషయంలో దేవుళ్ళపై ఒట్లు పెడుతున్నారని తనపై నమ్మకం లేకే దేవుళ్ళపై ఒట్లు వేయడం ఏమిటనే ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మీరు ప్రభుత్వం మీద కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వ వచ్చాక వెంటనే డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి ఇప్పుడు ఆగస్టు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# వెంకట్రాం రెడ్డి గెలుపు ఖాయం

**కొండపాక,మే 4(జనం సాక్షి):**

బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్‌లు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపాక మండలంలోని కొండపాక, దమ్మక్క పల్లి గ్రామాలలో బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన వెంకట్రాం రెడ్డికి మద్దతుగా ప్రజలందరూ ఉన్నారని దీమ వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వంద కోట్ల రూపాయలతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద ప్రజలు,విద్యార్థుల కుటుంబాల్లో వెలుగు నింపాలని ప్రయత్నం చేస్తున్న భారస ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో రైబాస మాజీ మండల కోఆర్డినేటర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీలు బొద్దుల కనకయ్య, బైరెడ్డి రాధా



కిషన్ రెడ్డి, నాయకులు బాలబ్రహ్మం దొమ్మాట మైపాల్ రెడ్డి, రాముల యాదగిరి, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, సున్నం భాస్కర్,మల్లమరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాటలను నమ్మొద్దు

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

పగటి కలన, ప్రచార మాటల, కలలో చెప్పాడా కలెక్టర్ కార్యాలయం తొలగిస్తారని జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డినీ ఉద్దేశించి శనివారము కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు. జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్



రెడ్డికి కలలో రేవంత్ రెడ్డి కార్యాలయం తోలగిస్తాం, నీవు ఉద్యమం చేయి అని చెప్పినట్లు ఉన్నాడు అందుకే నిద్ర లేవగానే ప్రెస్ మీట్ పెట్టిండు నీకల నిజం కాదని గద్వాల ప్రజలకు తెలుసు, అది కేవలం పగటి కలగానే మిగిలి పోతుందనీ, కార్యాలయాలు మాత్రం అలాగే కొనసాగుతాయని శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. నీవు ఉద్యమాల గురించి మాట్లాడటం మాత్రం విడ్డూరంగా ఉందనీ, తెలంగాణ ఉద్యమాని హేళన చేసిన నీవు ఉద్యమం గురించి మట్లాడుతుంటే గద్వాల ప్రజలు ముక్కున వెళ్లేసుకుని చూస్తున్నారనీ, జిల్లా సాధనలో నీపాత్ర సున్న అని ప్రజలకు తెలియదా, ప్రజల పోరాటంతోనే ఏర్పడిన జిల్లా గురించి మట్లాడుకుంటేనే మంచిదనీ, ప్రభుత్వం పోయాక పగటికలలు కాస్త నిరాశ కలగానే మిగిలి బోయినేది గుర్తించుకుంటే మంచిదనీ, మీరు చేసే తప్పుడు ప్రచారాలని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, తాటికుంట ఆంజనేయులు, రాఘుపతి, రామాంజనేయులు, అశోక్, కుర్మన్న, మల్లీఖార్జున్ గౌడ్, తిమ్మప్ప, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో కళాభవనం నిర్మించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

అవత రించి పోతున్న భారతీయ సాంప్రదాయ కళలకు జీవం పోసేవిదంగా కళాకారులను అన్నివిధాల ప్రోత్సహించే విదంగా కళలకు కణాచి అయిన పేట జిల్లాకేంద్రంలో ప్రభుత్వం కళ భవనం నిర్మించి కళాకారులను కళలను ప్రోత్సహించాలని ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ ఎస్పి బాల సుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో టివి రేడియో గాయకుడు సంగ నర్సింహులు స్వగృహంలో నిర్వహించిన కళాకారుల సమావేశంలో ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్ చేనేత కార్మికులవిభాగం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావును బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతు జిల్లాలో 500మంది కళాకారులకు పైగా ఉన్నారని భారతీయ సంస్కృతి సాంప్రదాయ నృత్య సంగీత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కళ భవనం జిల్లా కేంద్రంలో లోలేకపోవడం భాద కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు వీర్, గాయకులు సంగ నర్సింహులు, జిల్లా చేనేత యూత్ అధ్యక్షులు పూడూర్ శ్రీనివాస్ హన్మంతు, ఏడికే తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సిపిఎం

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

మతోన్మాద బిజెపిని బిజెపికి లోపాయి కారి మద్దతిస్తున్న బిఆర్ఎస్ బిజేపి ఓడించాలి ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లురవిని గెలిపించాలని శనివారం శాంతినగర్‌లో కాంగ్రెస్ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. వారితో పాటు మల్లు రవి తనయుడు మల్లు సిద్ధార్థ, జైన్ వెంకటస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శి పరం జ్యోతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్. భీమన్న, సిఐటియు జిల్లా నాయకులు అలంపూర్ ఇస్మాయిల్, మాస్టర్ షేక్షావలి తదితరులున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న వయోవృద్ధులు

**వెల్దుర్తి మే 4 (జనం సాక్షి)**

పోస్టల్ బ్యాలెట్ ద్వారా 85 సంవత్సరాల నిండిన వయోవృద్ధులు మరియు వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును ముందస్తుగానే వినియోగించుకోవడం జరిగింది. వెల్దుర్తి మండల వ్యాప్తంగా 24 మంది ఉండగా అందులో 22 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎలక్షన్ సిబ్బంది తెలిపారు ఇద్దరు వ్యక్తులై డోర్ లాక్ ఉన్నట్లు వారు అన్నారు. ముఖ్యంగా ఓటింగ్ సడల్ ని పెంచే విధంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా శానగొండ శ్రవణ్

**బెజ్జంకి, మే 4, (జనం సాక్షి):**



మండల కేంద్రంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన శానగొండ శ్రవణ్ కుమార్ ని శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు.నియామక పత్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా శానగొండ శ్రవణ్ కుమార్ కి అందించారు.అనంతరం శ్రవణ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షులు పడాల రాహుల్, బెజ్జంకి మండల కాంగ్రెస్ మరియు చీలాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శ్రవణ్ అన్నారు.

## వాహన తనిఖీల్లో 2,14,850/-రూపాయలు పట్టివేత



**కృష్ణ, మే 04 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా సైదాపురం నుండి రాయచూర్‌కు వెళు తున్న గండ రామ్ తండ్రి పేరు కరణరామ్ రాయచూర్‌కు చెందిన వ్యక్తి కె36ఇబి4622 వాహనం పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా 2,14,850/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రీవియెన్ కమిటీకి పంపించడం జరిగిందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ రాజశేఖర్, ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీను, (ఐటి బిపి) సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## బహిరంగ సభ, హెలిపాడ్ స్థలాలను పరిశీలించిన డిఐజి,ఎస్పి



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈనెల 5న ఎర్రవల్లి చౌరస్తాలో జరుగు బహిరంగా సభకు రానున్న సందర్భంగా ఎర్రవల్లిలోని షేక్ పల్లి రోడ్డులో నిర్వహించే భహిరంగ సభ స్థలాన్ని, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను, 10వ బెటాలియన్‌లోని హెలిపాడ్ ప్రదేశాలను జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్, జిల్లా ఎస్పీ రితిరాజ్ తో కలిపి పరిశీలించారు. డిఐజి వెంట ఎస్పీతో పాటు అదనపు గుణ శేఖర్, డిఎస్పి సత్యనారాయణ, సాయుధ దళ డిఎస్పీ నరేందర్ రావు ,ఆలంపూర్ సిఐ రవి బాబు, ఇటిక్యాల ఎస్సైలు వెంకటేష్ ఉన్నారు.

## పోరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**కోహెడ మే 04 (జనం సాక్షి)**

మండలంలోని పోరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గౌడ సంఘ అధ్యక్షులు పంజాల సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘ ఉపాధ్యక్షులు, మాజీ వార్డ్ సభ్యులు చెప్యాల గణేష్ గౌడ్, ముదిరాజ్ అప్పిస రాజయ్య వీరిని అఖిల భారత కాంగ్రెస్ పార్టీలోకి మండల కాంగ్రెస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**శ్రీరంగాపూర్ మే 4 (జనం సాక్షి)**



నాగర్ కర్నూల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ రంగపూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా కాంగ్రెస్ అధ్వర్యంలో ముద్రించిన పాంప్లెట్ పాత్రలను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రచారం ప్రారంభించారు. బి.శ్రీరంగాపూర్ ,నాగసానిపల్లి ,వెంకటాపూర్, జానంపేట, సేరుపల్లి ,కంబాలాపూర్ ,కంబాలాపూర్ తాండ, నాగరాళ్ల మూడు సెంటర్లు ,తాటిపాముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి, అహంకారపూరితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రం లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. ఇక్కడ రాష్ట్రంలో కాని అక్కడ కేంద్రంలో కాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ నారీ హామీలను తప్పకుండా ప్రజలకు అందుతాయని తెలిపారు. బిజెపి బిఆర్ఎస్ ఇచ్చిన మోసపూరిత హామీలను మాటలను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన డా.మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మరియు శ్రీ రంగాపూర్ జడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ వర్ధన్ రెడ్డి పెబ్బేర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కరుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీ రంగపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విష్ణు కుమ్మరి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పి అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ ఎల్ల స్వామి యాదవ్, సెటమౌని స్వామి పాల్గొన్నారు.

## కల్వకుర్తికి తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అన్నమలై రాక



**కల్వకుర్తి మే 4(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణానికి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం సాయంత్రం బిజెపి రోడ్‌షో నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనా డు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై హాజరవుతున్నారని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ జక్కా రఘునందన్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తికి వస్తున్నందున స్థానిక శివాజీ చౌక్ సభాస్థలిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ యువకులతో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహిస్తున్నామని మరోసారి నరేంద్ర మోడీ గెలిచి మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, పట్టణ అధ్యక్షుడు నరసింహ, రాంభూపాల్ రెడ్డి, అఖిలాష్ రెడ్డి, నరేష్ గౌడ్, పుట్ట చంద్రశేఖర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబాయ్ వెంకట్రాం రెడ్డిని గెలిపించండి



**వెంకట్రాంరెడ్డి సోదరుని కుమారుడు సుజిత్ రెడ్డి**

**తూప్రాన్ మే 4 (జనం సాక్షి):**

పేద ప్రజలకు సేవ చేయడానికి నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి కలెక్టర్ పదవిని వదులుకొని మెదక్ ఎంపీగా అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని మా బాబాయ్ వెంకట్రాంరెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని సుజిత్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో చెరువులో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్నా న కూలీలను పలకరించి బాబాయ్ నీ గెలిపించాలని అభ్యర్థించారు బాబాయ్ ని గెలిపిస్తే ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తును అండగా బాబాయ్ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీ లు కేసీఆర్ ప్రభుత్వం హాయంలో మట్టి తవ్వకాడానికి పారలు గడ్డపారలు గంపలు ఇచ్చారని ఈ ప్రభుత్వం ఇంతవరకు ఏమీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పనులు చేసే వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే వారిని ఇప్పుడు ఎలాంటి సౌకర్యం లేదని తాగునీరు కూడా ఏర్పాటు చేయడం లేదని డబ్బులు సరిగా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బాబాయ్‌ని గెలిపించాలన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శేఖర్ గౌడ్, పురం రవి, మండల పార్టీ అధ్యక్షులు పురం పురం మహేష్, వెంకట్ గౌడ్, బిక్షపతి, నాగభూషణం, ఆంజనేయులు వివిధ గ్రామాల నాయకులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



**దేవి రవీందర్**

**కొండపాక/కుకునూరుపల్లి, మే 4 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని వైస్ ఎంపిపి రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని రాయవరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయా లన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీలిచ్చి మోసం చేసినందుకా అని ఎద్దేవ చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వాళ్ల మోసాలను ఆమోదించిన వాళ్లమవుతామని తెలిపారు. హామీలిచ్చి అమలు చేయని ఆ పార్టీకి ఓటు అనే ఆయుధంతో కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. తెలం గాణకు బిజెపి మొండి చేయి చూపించింద న్నారు. కులం మతం పేరుతో ఓట్ల రాజకీయం కి పాటుపడుతున్న బిజెపికి ఓటు వేస్తే అధోగతి పాలే అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కల్పన కనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు గంపల రాజు, సుదర్శన్, బాలు, స్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ వార్షికోత్సవానికి రూ.లక్ష విరాళం

**కొండపాక, మే 4(జనం సాక్షి):**

మండలంలోని దుద్దెడ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవానికి ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. శనివారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవాని కి విచ్చేసి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డితో కలిసి విరాళాన్ని ముదిరాజ్ సంఘం సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డికి ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, గ్రామ మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు తదితరులు ఉన్నారు.

## బిజెపితోనే దేశ అభివృద్ధి

### రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**వెల్దుర్తి మే 4 (జనం సాక్షి)**



దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ న్యాయకత్వం దేశానికి ఎంతైనా ఉందని వెల్దుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పడిగే నరసింహులు అన్నారు. వెల్దుర్తిలో ఏర్పాటు చేసిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు గత 60 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి కేవలం 10 సంవత్సరాల్లోనే జరిగిందంటే అది కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమైందని ఆయన అన్నారు. కొంతమంది కుహనాశక్తులు ఇది కేవలం మతపరమైన పార్టీ అని దీనివల్ల దేశంలో సంఘ విద్రోహ శక్తులు పేట్రేగిపోతున్నాయని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్ని అల్లర్లు జరిగాయో గత పది సంవత్సరాలలో దేశం ఎంత ప్రశాంతంగా ఉందో తెలుసుకోవాలని ఓటర్లకు ఆయన సూచించారు. ప్రపంచం మొత్తం భారతదేశ వైపే చూస్తున్నారంటే అది మోడీ చేసిన అభివృద్ధిని ఆయన తెలిపారు.



## ఘనంగా అంగన్వాడి ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**దౌల్తాబాద్ మే 4(జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల పరిధిలో తిరుమలపూర్ గ్రామ రైతు వేదికలో ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా అంగన్వాడి ప్రీస్కూల్ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్బంగా సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సెంటరు పరిధిలో ప్రతి సంవత్సరం చివరన అంగన్వాడి పిల్లల ఆట, పాట కథలు, అభ్యాసన, శారీరక, మానసిక పెరుగుదల అంచనా, నైపుణ్యతలను వెలికి తీయడానికి ప్రీస్కూల్ అన్యువల్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే, పిల్లలకు అభివృద్ధి పరిశీ లన కార్డులు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్ర మంలో పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్వైజర్లు అనురాధ, విజయలక్ష్మి, గిరిజ, రాజేశ్వరి, రేణుక, స్వరూప, ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు,ఆశాలు, లబ్ధిదారులు పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణం

**కొండపాక,మే 4(జనం సాక్షి):**





కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయ పంచమ వార్షికోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం లోక కల్యాణార్థం పెద్దమ్మతల్లి పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవం వేదమంత్రాల నడుమ ముత్యాల పందిరిలో వైదిక నిర్వాహకులు గొల్లపల్లి రఘురామ శర్మ, కోట శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కళ్యాణానికి దుద్దెడ గ్రామానికి చెందిన యాదవులు అమ్మవారికి పుస్తే మట్టేలను అందజేశారు.కళ్యాణ మహెూత్సవానికి దుద్దెడ గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి భక్తులు ఓడి బియ్యం కానుకలు సమర్పించుకున్నారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఇంటికో బోనం చొప్పున మహిళలు బోనాలు ఎత్తుకుని డీజే,డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, బారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి,మాజీ ఎమ్మెల్యే డిసిసి జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ,భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, మాజీ సర్పంచ్‌లు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గుండేల్లి ఆంజనేయులులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులు మిద్దె శివకుమార్, కాట రమేష్, పోతుగంటి నాగరాజు, పాతర్ల కొండలు,చిలుముల నరహరి, గొడుగు కనకయ్య, మిద్దె చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి





**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**చేర్యాల మే 04 (జనం సాక్షి) :**

మతోన్మాద బీజేపీ, నిరంకుశత్వ బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు. సీపీఐ పార్టీ బలపర్చిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు, ముఖ్య కార్యకర్తల సమావేశం భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగే సభకు శనివారం చేర్యాల నుండి సీపీఐ ముఖ్య నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలకు పాల్పడుతూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పరిశ్రమలు నెలకొల్పకుండా విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందని, పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏమాత్రం భర్తీ చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కుటుంబ నియంత పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలన్నారు. మతోన్మాద నిరంకుశ బిజెపి పార్టీని ఓడించి ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, రామగల్ల నరేష్, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, గజ్జల సురేందర్, ఎగుర్ల ఎల్లయ్య, అందె బాబు, బీ. వరలక్ష, కె. విజయ, కొన్నింటి రాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్లు తెప్పిస్తున్న కాంగ్రెస్ పాలన

**కృష్ణ మే 04 (జనం సాక్షి)**





మండలం గుడెబల్లూర్ గ్రామంలో జోరుగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గారిని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలకు మబ్బెబెట్టే మోసపూరిత ఆరు గ్యారెంటీలు 13 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు. మళ్ళీ కెసిఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు మోసం చేసింది అన్నారు. ప్రజలకు రైతు బంధులేదు, రుణమాఫీ లేదు,రెండు లక్షల రుణమాఫీ అన్నారు, కళ్యాణ లక్ష్మి కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తే మా ప్రభుత్వం వచ్చాక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని అన్నారు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని అన్నారు, ప్రతి మహిళలకు 2500 ఇస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తే రైతుల సంతోషంగా పంటలు పండించారు.కాంగ్రెస్ పాలనలో కరెంటు సక్కగా రైతుల బోరు మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. అన్నదాతలు పండించిన వడ్లను కొనమంటే 6 కిలోల తరుగు అడుగుతున్నారని అన్నారు. క్వింటాలు వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు ఐదు వందలు బోనస్ అందిస్తామని చెప్పి రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, సంతోష్, శివప్ప, సురేష్, వెంకటేష్,నాగేష్ తదితరులు, పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యంగా వహించిన డాక్టర్ విధులలో నుండి తొలగింపు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

విధులలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ కేశవ్ ను విధుల నుండి టర్మినేట్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా నర్వ మండలంలో మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కేశవ్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోక విధులకు సక్రమంగా హాజరుకాని కారణంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి టెర్మినేట్ చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు

**వనపర్తి బ్యూరో మే04 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యముతో పాటు కోశాధికారి చెన్నమ్మ కార్యదర్శి శారద, కోశాధికారి చిట్టెమ్మలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శనివారం వనపర్తి నంది హిల్స్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి అచ్యుతాపురం పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామం మేరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహారెడ్డితో పాటు బిఅరెస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత15 సంవత్సరాలుగా బిఅరెస్ పార్టీ లో కొనసాగుతూ నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నామని కేవలం పార్టీలో ఉన్నామే తప్ప పెత్తనం మాత్రం ఇతరులు చేసేవారని వారు వాపోయారు.వారికి గౌరవ ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఇకపై మీకు అండగా నేనున్నానని ఇందిరమ్మ రాజ్యంలో మీకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని ఆయన వారికి భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని రానున్న ఎంపీ ఎన్నికలలో డాక్టర్ మల్లురవి గకి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాండ్ల రాములు, వెంకటయ్య, నరసింహారెడ్డి, వడ్డే వెంకటేష్, బాలపీరు బోడి కృష్ణయ్య, రాములు, తిరుపతయ్య రాఘవేందర్ రవీందర్ లతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన తల్పునూర్ మైనారిటీ సోదరులు

రేవల్లి మండలం తల్పునూరు గ్రామ మైనార్టీ సోదరులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ మైనార్టీ అధ్యక్షులు జలీల్ ఆధ్వర్యంలో 25 మంది మైనార్టీ సభ్యులకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మైనార్టీ సహోదరులందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా మెజారిటీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాయకులు గోవర్ధన్ యాదయ్య, మైను మోగులాల్ మైనార్టీ కమిటీ అధ్యక్షులు జలీల్ షబ్బీర్, మనన్ కాజా, కమిటీ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభాస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అలంపూర్ మే 4(జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యం గా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నడిగడ్డ కు రానున్న సందర్భంగా శనివారం జోగులాంబ గద్వాల జిల్లా నూతన మండల కేంద్రమైన ఎర్రవల్లిలో ఆదివారం జరగనున్న సీఎం సభ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ రితిరాజ్ లు పరిశీలించారు. సభాస్థలి దగ్గర భద్రత ఏర్పాట్లు, సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయనేది తనిఖీ చేశారు. తరలివచ్చే జనాలకు ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ సిబ్బందికి సూచించారు.ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.



## ఘనంగా అరుణమ్మ జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో శనివారం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, బిజెపి అభ్యర్థి డి.కే.అరుణ జన్మదిన వేడుకలను మహిళలు ,బిజెపి కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఎన్నికల్లో అరుణను ఎంపిగా గెలిపించి ఇంతకు రెట్టింపు ఉత్సవం గొప్పగా జరుపుకుందామని అన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించి మోడీకి కానుకగా సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనూష రఘు, బిజెపి జిల్లా నాయకులు సిద్ది వెంకట్ రాములు శ్యామ్ సుందర్ గౌడ్, లక్ష్మీకాంత్, చిన్న రఘు, నక్క సత్యనారాయణ, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల వద్ద బిజెపి నాయకులు ప్రచారం

**మక్తల్ మే 04 (జనం సాక్షి)**

పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ గెలుపు కోసమై శనివారం నర్వ మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అరుణమ్మను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఎన్నికల కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డీకే అరుణమ్మ ను ఎంపి గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్వ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి, అజిత్ సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీ 600 రూపాయలు పెంచాలి

**మక్తల్ మే 04 (జనం సాక్షి)**

ఉపాధి హామీ 600 రూపాయలు పెంచాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, ఎఐపికెస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ మండలంలోని దాసర్ దొడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల దగ్గరికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సరైన వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. 45 డిగ్రీల వేసవి ఎండలో పనులకు




వెళుతున్నారు. గట్టి నేలలు కావడంతో గడ్డపారాలు తవ్వే వారికి చేతులకు గుల్లలు వస్తున్నాయి. ఎండ తీవ్రతకు పనిచేయడం వల్ల వెంటనే నిరసించి పోతున్నారు. ప్యాకెట్లు మెడికల్ కిట్లు లేవు. త్రాగునీటి కోసం పలుమార్లు గ్రామాల్లోకి వెళ్లి తీసుకు రావాల్సి వస్తున్నది. వేసవిలో పనిచేసిన కూలీలకు రోజు కూలితో 50% అలవెన్స్ పెంచి ఇవ్వాలి ఏడాది పోడున 200 రోజులు పనులు ఇవ్వాలన్నారు. కూలీలకు పనిముట్లు, గడ్డపారలు, గంపలు ఇవ్వటం లేదు. గ్రామంలో అధిక సంఖ్యలో 200 వరకు అధిక సంఖ్యలో మహిళా కూలీలు పనులు చేస్తున్నారు. తక్షణమే ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక లోపాలతో ఈ కేవైసీ చేయకపోవడం వల్ల వేతనాలు వందల మందికి అందలేదని చెప్పారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ఆంజనేయులు, బాలరాజు, కె కతలప్ప, సత్యమ్మ, వెంకటప్ప, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్..!

**కృష్ణ. మే 04 (జనం సాక్షి)**

మండలం కున్సి గ్రామంలో ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ..దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టే ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. హిందూ వాదులమని చెప్పుకుంటూ ఓట్లు దండుకునే బిజెపి నాయకులు రాజస్థాన్లో ప్రధాని మోడీ ఆడపిల్లలో దుస్తులు గురించి మాట్లాడి హిందూ సంప్రదాయాన్ని కించ పరిచర్రన్నారు. ఇదేనా భారతీయ జనతా పార్టీ హిందూ సంప్రదాయానికి ఇస్తున్న గౌరవం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రిటిష్ వారిని ఎదిరించి జైలు పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. దేశభక్తులు అని చెప్పుకునే బిజెపి పార్టీ నాయకులు ఎవరైనా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నార అని ప్రశ్నించారు. రాముని పేరు చెప్పి ఓట్ల అడుక్కునే బిజెపి పార్టీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత 14 మంది ప్రధాన మంత్రులుగా పనిచేసి 56 లక్షల కోట్ల అప్పులు చేస్తే కేవలం 10 ఏళ్లలో బిజెపి ప్రభుత్వం 100 లక్షల కోట్లు అప్పులను చేసిందన్నారు. ప్రభుత్వం రంగా సంస్థలను పూర్తిగా ప్రైవేటు తరం చేసిన ఘనత బిజెపి పార్టీని అని ఎద్దేవ చేశారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీలను మరిచిందన్నారు కేంద్ర ప్రభుత్వం రంగంలో ఇప్పటి 60 లక్షలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యావసరాల సరుకుల, ధరలు పెంచి పేద ప్రజలకు, నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని



జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కెసిఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడు అన్నారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని రెండు పార్టీలు ఒకటేనని అన్నారు పార్లమెంట్ ఎన్నికలు ప్రచారంలో మహబూబ్నగర్ ఎంపీగా పనిచేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందన్నారు. అలా అనడానికి సిగ్గు ఉంచాలి అని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు డిసెంబర్ నెలలో అయిందన్నారు. డిసెంబర్ నుండి ఏప్రిల్ మధ్య ఎక్కడైనా వర్షాలు పడుతాయి అని ప్రశ్నించారు. మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతులను, గ్రామ ప్రజలను, కోరారు. కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, కృష్ణ మండలం కున్సి గ్రామంలో ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు మండల యువజన అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారం బ్యాలెన్స్ లో రెండవ నంబర్ కీర్తి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## 3,37,400/- రూపాయల నగదు పట్టివేత ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న 3లక్షల 37 వేల 4వందల రూపాయలను పట్టుకున్నారు. రమేష్ అనే వ్యక్తి మార్కెట్ యడ్ నుండి దామరగిద్దకు వెళుతుంటే నారాయణపేట పోలీసులు అంబేద్కర్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంటే అతని వద్ద 1,60,000/- రూపాయలు పట్టుకొవడం జరిగింది. అట్టి డబ్బులకు ఎలాంటి రషీద్ లేనందున గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.జలాల్పూర్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎస్ ఎస్ టి టీమ్ వాహనాలు తనిఖీలు నిర్వహించగా కర్ణాటక నుండి వస్తున్న శ్రీనివాసులు వద్ద 74,200హనుమంతు వద్ద 51,000 ఎండి మిరాన్ వద్ద 52,200 పట్టుకోవడం జరిగింది.మొత్తం... 3,37,400/- రూపాయలు పట్టుకొని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు గారికి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు ఉండాలని లేని యెడల వాటిని సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు



## బార్డర్ చెక్ పోస్ట్‌లో 62,000/- రూపాయలు పట్టివేత

కృష్ణ మే 04 (జనం సాక్షి)
పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని సరిహద్దు 167చెక్ పోస్ట్ వద్ద శనివారం కేంద్ర సాయుధ బలగాలు, పోలిసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా దామరగిద్ద చేతన్ తండ్రి పేరు వెంకటేష్ రాయచూర్ చెందిన వ్యక్తి కె36సి4223 వాహనం పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా 62,000/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, సుదర్శన్ గౌడ్ కానిస్టేబుల్ (ఐటి బిపి)సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్

దౌల్తాబాద్ మే 4(జనం సాక్షి)
దౌల్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ గ్రామీణ ఉపాధి కూలీల



వద్దకు వెళ్లి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సయ్యద్ ఖలిలోద్దీన్, బిఆర్ఎస్ నాయకులు ముత్యం గారి స్వామి, షాదుల్లా, నాగరాజు, పబ్బా అశోక్ గుప్తా, పవన్ కళ్యాణ్, గొల్ల శేఖర్, నరేష్,శేఖర్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ కోఆర్డినేటర్ రొండా మల్లారెడ్డికీ ఘన స్వాగతం

శివ్వంపేట మే 4 జనం సాక్షి:
పార్లమెంట్ ఎన్నికల నర్సాపూర్ తాలూక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఎంపికైన రొండా మల్లారెడ్డి శనివారం మండల కేంద్రమైన శివంపేట లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తొలిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొడకాంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ రొండా మల్లారెడ్డి శివంపేటకు చేరుకోగానే పార్టీ క్యాడర్ కాన్వాయ్ వద్దకు వెళ్లి ఘన స్వాగతం పలికారు. అక్కడినుంచి పార్టీ కార్యాలయానికి వచ్చి మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనార్టీ నాయకులు, గిరిజన నాయకులు వివిధ గ్రామాల చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులతో సమావేశమై పార్లమెంటు ఎన్నికల్లో





కాంగ్రెస్ పార్టీ అనుసారించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మన పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అందుకోసం కాంగ్రెస్ వార్ రూం నుంచి ఎప్పటికప్పుడు వచ్చే సూచనలు, సలహాలను, పాటిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతంగా తీర్చిదిద్దాలని మల్లారెడ్డి పిలుపునిచ్చారు. అవసరమైతే ఎక్కడికి అక్కడ చేరికలను ప్రోత్సహించాలని రొండా కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ రొండా మల్లారెడ్డి నర్సాపూర్‌లోని బూత్ లెవెల్ ముఖ్య కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, నాయకులు కొడకంచి గణేష్ గౌడ్ ఆయా గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యానికై వంశీనీ గెలిపించాలి

### వాకిటి శ్రీనివాస్

మాగనూరు మే 04 (జనం సాక్షి):
ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించాలని పిఎసిఎస్ డైరెక్టర్ వాకిటి శ్రీనివాస్ కోరారు. శనివారం మాగనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారంలో భాగంగా రెండో రోజు 67వ బూత్‌లో ప్రచారం చేస్తూ దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూన్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. అందుకు భిన్నంగా కుల,మత,వర్గ,వర్ణ, ప్రాంతాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిగత 60 సంవత్సరంలో దేశంలో బడుగు బలహీన వర్గాలకు మేలు చేసిన కాంగ్రెస్ పార్టీ, భూమి లేని నిరుపేదలకు భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపినదన్నారు. మతాల, కులాల మధ్య వైరం పెట్టి రాజకీయం చేస్తూ దేశాన్ని సర్వం నాశనం చేసే పార్టీలకు భిన్నంగా కూటమి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు అందరూ కలిసి దేశంలో ఇండియా కూటమి గెలుపించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య, వాకిటి శ్రీనివాస్, రెండు సత్యనారాయణ, వేణుగోపాల్,



గడ్డం వెంకటయ్య, కొనేటి రమేష్ బాలప్ప, మారెప్ప, రాజు, వాభీ, ఉజ్జేలి రాజు, వెంకటయ్య, జుట్టు తాయప్ప, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు గౌడ్, రమేష్, రవి, నవీన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

### యూత్ నాయకులు సయ్యద్ ఖాళీలోద్దిన్

దౌల్తాబాద్ మే 4(జనం సాక్షి )
మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామిరెడ్డి గెలవడం ఖాయమని యూత్ నాయకులు సయ్యద్ ఖాళీలోద్దిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కు బస్సు యాత్రకు వస్తున్న ఆయనను చూడలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రపురిత చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కుడా దక్కవెమోనని



రేవంత్ రెడ్డి గుండెల్లో భయం పుట్టుకుంది. ఈ రొజు కెసిఆర్ ఎక్కడికి వెళ్లిన స్వచ్చందంగ ప్రజలు బ్రహ్మరథం పడూతున్నారు. ఆశెష జనసంద్రంతొ కెసిఆర్ బస్సు యాత్ర కొనసాగుతుంటె ఒర్వలెక అధికార దాహంతో అధికారం ఉంది కదా అని ఇక్కడ చొటె మియ్యా, అక్కడ భడె మియ్యా ఇద్దరు కుట్రలు పన్ని కక్షసాదింపు చెస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలకె కాంగ్రెస్ పార్టీ ఇంత దారునకి పడిపొవడం మీ దుర్మర్గపు పాలనకు నిదర్శనం. గెలిచిన నాలుగు నెలలకు ఇంత దారునంగ ప్రజలు వ్యతిరెకించడం మంచి పద్దతి కాదు అని, మిరు ఎన్ని మొసపొరిత వాగ్దనాలు చెసిన ఏదేవుని మీద ఒట్టెసినా ప్రజలు నమ్మె పరిస్తితుల్లొ లేరు. ఇప్పటివరకు కనీసం రైతుబందు ఇవ్వకపోగా ఋణ మాపి చేయపోతివి. కాంగ్రెస్, బిజెపి ఎన్ని అబద్దాలడినా ఎన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ కు 14 సీట్లు పక్క మెదక్ నుండి వెంకట్రాం రెడ్డి రెండు లక్షల మెజరితొ గెలువడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మాగనూరు మే 04 (జనం సాక్షి):
మాగనూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్దింటి రాజు, మాజీ వార్డు మెంబర్ .డబ్బుడు. వాబయ్య, దబ్బుడు. శ్రీకాంత్, దబ్బుడు ఆంజనేయులు, పెద్దింటి .వెంకటయ్య , పెద్దింటి పెద్దింటి ఉలిగప్ప, పెద్దింటి భీమేష్, పెద్దింటి వాబయ్యా, బావ కోల చిన్న మారెప్ప కర్రె చిన్న లచ్చప్ప మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి నేడు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం

సదాశివపేట మే 4(జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలో శనివారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి మద్దతుగా సదాశివపేటలోని 11వ వార్డు ఇన్చార్జి చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ వార్డు ఇన్చార్జి చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి మన ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 ఏళ్ల పాటు సేవలందించి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఒకవైపు అధికారిగా సేవలందిస్తూనే మరోవైపు సహాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని పేర్కొన్నారు. తన సొంత నిధులతో 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తానని నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఉద్యోగా మేళాలు యువత కలల సహకారం చేసేలా నిర్వహించే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల పాండు మక్బూల్ ప్రభు సత్తన్న మురళి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

**నాగలిగిద్ద మే 4 (జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలుపు కోసం మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్,డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం నాగల్ గిద్ద, వల్లూరు, గుడూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని, 4 నెలలో 5 గ్యారంటీ లు నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు.



బిజెపి,బిఆరెస్ ప్రభుత్వం పనిచేయకుండానే అంతా మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. నారాయణఖేడ్‌లో జోడు ఎద్దులాగా డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఉంటారని వారు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు పథకాలు అందలేవు అందుకు ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటు వేసి నారాయణఖేడ్ ను అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు మాణిక్రవ్ పాటిల్ విఠల్ రావ్ పాటిల్, గుండెరావ్ పాటిల్,సంజీవ్ పాటిల్,శాంతప్ప స్వామి మాజీ సర్పంచ్‌లు, శ్రీకాంత్ పిఏసియస్ చేర్మెన్,అంజిరెడ్డి పిఏసియస్ వైస్ చేర్మెన్ మాణిక్ రెడ్డి, ముంతాజ్ మాజీ ఎంపీటీసీ, జ్ఞానేశ్వర్ రెడ్డి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## సురేష్ శెట్కార్ గెలుపే లక్షంగా పని చేయాలి

**ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డా.గిరిజ షెట్కార్**

**నాగల్గిద్ద మే 04(జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపించడమే లక్షంగా కలిసి కట్టుగా పని చేయాలని బిక్నూర్ మండలం రామేశ్వర పల్లిలో శనివారం కాంగ్రెస్ చేసినటువంటి పథకాలు ప్రజలకు లబ్ది చెందుతున్నాయి. కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని వారి ఆర్థిక, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిక్కునూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**ఎస్సై వెంకట్ రెడ్డి**

**రాయికోడ్ రూలర్ మే 04 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల పరిధిలో సిరూర్ గ్రామ శివారు మంజీరా నది లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయిందని ఎస్సై వెంకట్ రెడ్డి శనివారం తెలిపారు. అతని వయస్సు 25-35 మధ్యలో ఉంటుందని, వైట్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంటు,జేబులో గవర్నమెంట్ సప్లై చేసిన టాబ్లెట్లు ఉన్నాయని ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే లేదా ఎవరైనా గుర్తు పడితే ఈ నెంబర్‌కు 8712656770 తెలియజేయాలన్నారు.




## బిజెపిలోకి భారీ చేరికలు

**రాయికోడ్ మే 04 (జనం సాక్షి)**

మండల్ మల్లంపల్లి,యూ సూపర్, ధర్మాపురం గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు నాయకులు బిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీబీ పాటిల్ గెలుపు ఖాయమని 40 మందికి పైగా కండువాను బీబీ పాటిల్ చేతుల మీదుగా ధరించడం జరిగింది. బేబీ పాటిల్ తన పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి పటేల్, మాజీ సర్పంచ్ వీరన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

**తూప్రాన్ మే 4(జనం సాక్షి)**



గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి అమలు చేయలేదని ఇప్పుడు నమ్మి ఓట్లు వేస్తే మళ్లీ మోసం చేస్తుందని అన్ని వర్గాలకు న్యాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాపరెడ్డి తెలిపారు తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు 4000 పెన్షన్ ఇస్తానని గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చెప్పారని వస్తున్నాయా అంటూ కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం ఇస్తానన్నారని గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 ఇస్తానన్నారని వారి ధాన్యానికి 500 ఇస్తానన్నారని ప్రభుత్వం రాగానే రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తానని హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి అమలు చేయలేదని మీ గ్రామంలోకి ఓటు అడగడానికి వస్తే వారిని నిలదీయాలని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఓటేస్తామని చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, శేఖర్ గౌడ్, పురం రవి, సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి మల్లారెడ్డి రాజిరెడ్డి నరసింహారెడ్డి ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశం ప్రగతి సాధించాలంటే బిజెపికి ఓటేయండి



**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్**

**వీపనగండ్ల, మే 4 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుస్తూ బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలంటే నాగర్ కర్నూల్‌లో బిజెపి అభ్యర్థి విజయం సాధించాలని అప్పుడే గ్రామ, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రిని చేద్దామని అందుకు ప్రజలందరూ ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆవుల నారాయణ, ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, కార్యకర్తలు రవీందర్, వైకుంఠ రెడ్డి, రవి గౌడ్, మసన్న, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం

**రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వీపనగండ్ల, మే 4 (జనం సాక్షి).**



నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు,సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రి చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందాం అని తెలిపారు. అదేవిధంగా ప్రజలు టిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అని అన్నారు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్‌కు ఓటు వేసి దేశ ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని గెలిపిద్దామని అన్నారు. నాగర్ కర్నూల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

**మక్తల్ మే 04 (జనం సాక్షి)**

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన నర్వ మండలంలోని ఉండేకోడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై కురుమయ్ తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం నర్వ మండలంలోని ఉండేకోడ గ్రామంలో శుక్రవారం రాత్రి నమ్మద గిన సమాచారం మేరకు ఎరుకలి మన్నెమ్మ ఇంట్లో తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ చేసిన 63 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి మొత్తం 20 క్వింటాల బియ్యం పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సి కురుమయ్య తెలిపారు.




## ముదిరాజ్ బిడ్డ నీలం మధును గెలిపించండి

**కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 4 (జనం సాక్షి)**

మెదక్ పార్లమెంటు బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముదిరాజు బిడ్డ నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ పరిధిలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నందున పార్లమెంటు పరిధిలోని ప్రజలు, ముదిరాజ్ సోదరులు తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్

**మంత్రి దామోదర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**

**పుల్కల్ మే 04 (జనం సాక్షి)**

ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని గంగోజి పెట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువ నాయకులు చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి చేరికలు జరిగాయి గంగోజి పేట మాజీ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ ఉపసర్పంచ్ పుష్పలత నాగేష్ గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. చేరిన వారికి తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

## ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించండి

**ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్.**

**దౌల్తాబాద్ మే 4(జనం సాక్షి)**



రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు చేస్తానని గుర్తించిందని, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పేద బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని దౌల్తాబాద్ ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తుందని,పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి సహకరిస్తానని రంజీ క్రికెట్ లాంటి రాష్ట్రస్థాయి పోటీల నిర్వాహణ చేసేవిధంగా ప్రయత్నం చేస్తానని క్రీడల కోసం అధిక నిధులు తెచ్చే బాధ్యత నాదే అని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌తో మనం పోటీ పడే విధంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసుకుని జాతీయ క్రిడాకారులను తయారుచేసి క్రీడలకు మహబూబ్ నగర్ కేంద్రం గా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర క్రీడా సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి, శివసేనా రెడ్డి, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి. వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, సీనియర్ న్యాయవాది వి మనోహర్ రెడ్డి, శివసేన అశ్వత్థామ రెడ్డి మరియు కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ ప్రజల కోసం పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ

### ఇంద్రకంటి వెంకటేష్, బీరయ్య యాదవ్

**వీపనగండ్ల మే 5 (జనం సాక్షి)**

గద్వాల్ జిల్లాలోని ఎర్రవల్లి చౌరస్తాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే కాంగ్రెస్ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న రాహుల్ గాంధీ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సభలు విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని ప్రజా సమస్యలను మరియు రైతు సమస్యలను తెలుసుకోవడానికి దేశం మొత్తం పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీని అన్నారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా నేడు కాంగ్రెస్ చేపట్టిన భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని రావాలని కోరారు. అదేవిధంగా రిజర్వేషన్లు వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిని చేద్దామని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**శ్రీరంగాపూర్ మే 4 (జనం సాక్షి)**

వనపర్తి ఎమ్మెల్యే తుడిమెగా రెడ్డి మరియు ఎంపీ ఎలక్షన్లో సమీపిస్తున్న తరుణంలో శ్రీరంగాపూర్ మండల పరిధిలోని షేర్ పల్లి తాటి పాముల, కంబాలాపూర్ శ్రీరంగాపూర్ పార్లమెంట్ ఎన్నికల ఎంపీ అభ్యర్థిగా మల్లురవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తాం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రోడ్ షోల ద్వారా గ్రామాలలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన మేనిఫెస్టోలో 5 పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్తూ అభివృద్ధి జరగాలంటే ఇది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ప్రసంగించారు. రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయల ఆగస్టు 15 లోపల మాఫీ చేస్తామని ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం రాజశేఖర్ రెడ్డి వాయుద్దీన్ గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులు సిరామ చంద్రయ్య మూరకుండా ఈశ్వరయ్య మాజీ సర్పంచ్ వెంకట స్వామి శతమాని బుడ్డయ్య రాముడు వెంకటేష్ వంకరము నాగన్న జే.కొండయ్య జై కృష్ణయ్య రమేష్ అశోక్ పాల్గొన్నారు.

# నా జన్మంతా సేవ చేసినా మీ రుణం తీరదు..

డీకే అరుణమ్మ కాంగ్రెస్ ను ఓడించాలని చెబుతుందని,అరుణమ్మా కాంగ్రెస్ నీకు ఏం అన్యాయం చేసింది? నిన్ను గద్వాల కు ఎమ్మెల్యే గా చేసినందుకా అని ఉమ్మడి రాష్ట్రంలో నిన్ను మంత్రిని చేసినందుకా?అరుణమ్మకు ఇంత పేరు తెచ్చిపెట్టింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. మోదీ చేతిలో చురకత్తివై నీకు ఇంత చేసిన కాంగ్రెస్ ను కడుపులో పొడవాలని చూస్తున్నావా? ఎంతో గొప్ప అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించాలని నేను అడగడం తప్పా? ఇది నేరమా?దుయ్యబట్టారు. మాదిగల ఏబీసీడీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మాట్లాడేవారు ఉండాలంటే వంశీ గెలవాలని, ముదిరాజు సోదరులను బీసీడీ నుంచి ఏగా మార్చేందుకు.. సుప్రీంకోర్టులో సమస్యలు పరిష్కరించేందుకు వంశీ గెలవాలని, వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు వంశీచంద్ రెడ్డి ఎంపీగా గెలవాలన్నారు.మోదీ చుట్టంలా వచ్చి పోతారు

### ఏనాడైనా అరుణమ్మ వీటిపై మాట్లాడిందా?

ప్రాజెక్టులు రిపేర్లు చేయాలన్న ఆలోచన చేసిందా? రేవంత్ రెడ్డి నాపై పగ పట్టారని అరుణమ్మ అంటుందన్నారు.ఆమెకు నాకు ఏమైనా గెట్టు పంచాయితీ ఉందాఅని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డిని పడగొట్టేందుకు అమిత్ షాతో పైరవి చేసి ఢిల్లీలో కేసులు పెట్టించింది..రేవంత్ రెడ్డిని జైలుకు పంపైనా సరే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అంటోందని,ఢిల్లీ నుంచి వచ్చిన దొంగలకు సద్దులు మోసి రేవంత్ రెడ్డిని పడగొట్టాలని అరుణమ్మ చూస్తోందని ,ఇక్కడ కల్తీ కల్లు దందాలు, క్రషర్ దందాలు, సారా దందాలు ఎవరివి?ఇన్ని దందాలు చేసేవాళ్లు నన్ను బెదిరించి నాది తప్పు అని అంటున్నారన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీపై కేసీఆర్, హరీష్ మాట్లాడుతున్నారని,69 లక్షల మందికి రూ.7500 కోట్లు రైతు భరోసా అందించే బాధ్యత నాదన్నారు.కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టులోగా 2లక్షల రైతు రుణమాఫీ చేసి పాలమూరు రైతుల రుణం తీర్చుకుంటానని, రైతుల రుణం తీర్చుకోకపోతే నా ఈ జన్మ వృథాఅని అన్నారు. ఈ కార్నర్ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 04 (జనం సాక్షి)**



మే నెల 5వ తేదీ ఆదివారం ఎర్రవల్లిలో నిర్వహించే ఎంపి ఎలక్షన్ ప్రచార బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ఏ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ఎన్నికల ప్రచారంలో భాగంగా మే నెల 5 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎర్రవల్లిలో ఏర్పాటు చేసే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు.ఈ భారీ బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,పెద్దలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, జెడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు,సర్పంచులు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, మాజీ అధ్యక్షులు, మాజీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ బీసీ సెల్ అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు, రైతు సంఘం అధ్యక్షులు, ఎంఎస్ యూ ఐ కమిటీ సభ్యులు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, మండలాల యువజన సంఘం అధ్యక్షులు, యువకులు భారీ ఎత్తున ఈ సమావేశానికి హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి



**అలంపూర్ మే 3(జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా 5 తేది ఆదివారం నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి గెలుపు కోరారు ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్న సందర్భంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభాస్థలిని మంత్రి జూపల్లి కృష్ణ రావు వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్యులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ మే 5న నడిగడ్డలో జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ అలంపూర్, గద్వాల్, వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేసి సభ విజయవంతం చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మున్సిపాల్ చైర్మన్ కేశవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు దీపక్ ప్రజ్ఞ,కాంగ్రెస్ పార్టీఅలంపూర్ యూత్ అధ్యక్షులు జోగులాంబ జోగులా రవి, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, ఎంపిటిసి భర్త నీలి శ్రీనివాస్, ధర్మవరం మాజీ సర్పంచ్ మధు నాయుడు, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ రెడ్డి.ఉమాపతి నాయుడు నాయకులు, శ్యామ్ కార్యకర్తలు ఉన్నారు.

## కారు -డీసీఎం ఢీ

### ఒకరి మృతి మరొకరికి స్వల్ప గాయాలు

**మద్దూరు మే 4 (జనం సాక్షి)**



కారు డిసిఎం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్ప గాయాలైన సంఘటన మద్దూరు మండలం దొరేపల్లి గ్రామ శివారులో జరిగింది. కోసిగి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాములు, తునికి వెంకట రాములు షిఫ్ట్ కారులో శుక్రవారం నారాయణపేట నుండి కోసిగి వైపు వెళ్తుండగా దోరేపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న డీసీఎంలు ఢీకొన్నాయి. దీంతో కారులో ఉన్న తునికి చిన్న వెంకట రాములు (58) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవింగ్ చేస్తున్న వల్లపల్లి రాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

### జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఎస్ రవికుమార్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మన సాంప్రదాయ పద్ధతులను ఒక తరం నుండి ఇంకో తరానికి అందించబడతాయని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఎస్ రవికుమార్ అన్నారు . శనివారం జేపీఎన్‌కెఈలో 'సేహరి -2024' పేరుతో ట్రెడిషనల్ డేను ఘనంగ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయ పద్ధతులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంప్రదాయ పద్దతుల ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయ మూలాలు మరచి పోకుండా ఉంటాయన్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల ప్రపంచ దేశాలు ఆసక్తి కనబరుస్తాయని, కానీ మన దేశంలో కొందరు పాశ్చాత్య సంస్కృతి నీ అవలంబిస్తున్నారని అది సరైన పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో గల సరస్వతి మాత విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజీవన్ కుమార్ వివిధ శాఖల విభాగాధిపతులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




**మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, అతిక్ తదితరులు మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డి ల సమక్షంలో శనివారం భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల సీనియర్ నాయకులు కొండా లక్ష్మయ్య, నెత్తికొప్పుల శ్రీనివాసులు, నాగన్న, జంబులయ్య, అన్వర్, బైకాని వెంకటేష్, యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

# కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిది..అందరినీ ఆదరిస్తుంది

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిదని, అందరిని సమాన దృష్టితో చూసి ఆదరిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు . హబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన కొడగంటి వెంకటేష్, వెంకటస్వామి, కొడగంటి మణెమ్మ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా నాయకురాళ్ళు, మహిళా కార్యకర్తలు ఎమ్మెల్యే యెన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల సంక్షేమాన్ని గత ప్రభుత్వం మరిచి పోయిందనీ , కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఆయన చెప్పారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతుల కు రుణమాఫీ, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఉచిత విద్యుత్ తదతర పథకాలు అమలు అవుతాయి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, రాధా అమర్, డిసిసి ప్రధాన కార్యదర్శి, సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, గొడగంటి వెంకటేష్, కొడుగంటి మణెమ్మ వెంకటస్వామి, నర్సింహులు, అశ్వక్, అశోక్, హకీం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి




## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ అధికారులు మరియు ఇతర సిబ్బంది కృషి చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు టీషేవాంగ్ గ్యచ్ఛో భూటియా, రిటర్నింగ్ అధికారి జి రవి నాయక్ , జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ లు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులకు సిబ్బందికి ఎన్నికల్లో నిర్వహించవలసిన విధులను పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించాల్సిన విధివిధానాలను వివరించారు. డ్యూటీకి సక్రమమైన యూనిఫాంలో సరైన సమయంలో రావాలని, ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించి పోలింగ్ బూత్ లోని ప్రిసైడింగ్ ఆఫీసర్ సలహా మేరకు నడుచుకోవాలని , క్యూ ఏర్పాట్లు , మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లు తీసుకొని పెట్టుకోవడం, స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది ఎప్పటికప్పుడు తెలుసుకోని వారితో సమాచార సంబంధాలను కలిగి ఉండాలన్నారు. ఓటర్లను గుంపులు గుంపులుగా రావడానికి అనుమతి ఇవ్వకుండా, పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల ప్రచారం చేయకుండా, పోలింగ్ సిబ్బంది ఓటర్లు మరియు పోలింగ్ ఏజెంట్లకు మర్యాదపూర్వకంగా ఉంటూ వారికి సహకరించాలని సూచించారు . అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని, ఏదైనా హింస లేదా తీవ్రవాద కార్యకర్తలకు పాల్పడితే వెంటనే అడ్డుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఏ వర్గం వారి ఆతిథ్యం తీసుకోకూడదని, భోజనం ఏర్పాట్లు డిపార్ట్మెంట్ ద్వారానే చూసుకోవాలని, మీకు నిర్ణయింపబడిన డ్యూటీ పాయింట్ పోలింగ్ స్టేషన్ ఆవరణ వదిలి బయటకు వెళ్ళరాదనీ, ఓటర్ల వద్ద నుండి ఎటువంటి వస్తువులు ఫోన్లు, పర్సులు, పోలింగ్ బూత్లోకి ఎలాంటి వస్తువులను అనుమతించరాదన్నారు. ఏ పక్షం నుండి ఎటువంటి సహాయాన్ని అంగీకరించవద్దు లేదా ఏ పార్టీ లేదా అభ్యర్థి అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడే పద్ధతిలో ప్రవర్తించవద్దు, భద్రత కల్పించడం శాంతిభద్రతలను నిర్వహించడం మినహా పోలింగ్ బూత్లో ఎన్నికల ప్రక్రియలో మిమ్మల్ని మీరు ప్రమేయం చేసుకోకూడదన్నారు. ఈ సమావేశంలో పోలీస్ అబ్జర్వర్ కలురామ్ రావత్, ఎక్సపెండిచర్ అబ్జర్వర్ వరుణ్ స్వామి, ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, ఐటిబిపి కమాండంట్ అడోలీ చాసీ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలి

- **బాలానగర్ సర్వసభ సమావేశంలో ఎంపీపీ కమల**
- **త్రాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసిన ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్**

**బాలానగర్ మే 4 (జనం సాక్షి)**

ఆయా శాఖల అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బాలానగర్ ఎంపీపీ కమల సూచించారు. బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో అనేక ప్రజా సమస్యలు తిష్ట వేశాయని, ముఖ్యంగా విద్యుత్తు , తాగు నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని పలువురు ఎంపీటీసీ సభ్యులు అధికారులపై మండిపడ్డారు. శనివారం బాలానగర్ ఎంపీపీ కమల అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఉమ్మడి తిరుమలగిరి గ్రామపంచాయతీలో విద్యుత్ సమస్య, నీటి సమస్య అధికంగా ఉందని ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రామ్ నాయక్ సభ దృష్టికి తెచ్చారు. బాలానగర్ మండలంలో మూతపడిన 11 ప్రాథమిక పాఠశాలకు సంబంధించి వాడివేడిగా చర్చ జరిగింది. ఉమ్మడి తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్ రాం నాయక్ వీటిపై స్పందిస్తూ సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. జోగ్యా నాయక్ తండా, వాన్యవత్ తండా, ఫుల్



సింగ్ తండాలలో మిషన్ భగీరథ వాటర్ అవసరం మేరకు రావడం లేదని, అలాగే ఉమ్మడి తిరుమలగిరి గ్రామంలో విద్యుత్ సమస్య వలన కరెంటు ట్రిప్ కావటం, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. అలాగే పురాతన విద్యుత్ లైన్లు పొలాల్లో వేలాడుతున్న కరెంటు వైర్లు, అలాగే ఇంటిపై వేలాడుతున్న వైర్లను తొలగించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఎవరికైనా ప్రమాదం జరిగి చనిపోతే గాని అధికారులు స్పందించరా అని ఆయన అధికారులపై మండిపడ్డారు . జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్, వైస్ ఎంపీపీ వెంకట చారి, ఎంపీడీవో శరత్ చంద్ర బాబు, స్పెషల్ ఆఫీసర్ బాబురావు, ఏపీఓ రాజశేఖర్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి చందనోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**బాలానగర్ మే 4 (జనం సాక్షి)**

బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామ పంచాయతీ పరిధిలో గల తోక బండ వీరాంజనేయ స్వామి చందనోత్సవ కార్యక్రమంలో శనివారం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిజిసిసి చైర్మన్ వాల్య నాయక్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటాచారి, నాయకులు శ్రీనివాసరావు, లింగు నాయక్, సుప్ప ప్రకాష్, శంకర్ నాయక్, శ్రీధర్ గౌడ్, చెన్నారెడ్డి, జగన్ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు ఇంచార్జీ ఫక్రూద్దిన్ ఖురేషీ ఆధ్వర్యంలో శనివారం ఖురేషీ కమిటీ మహబూబ్ నగర్ కమిటీ సభ్యులు 300 మంది ఎమ్మెల్యే యెన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అందుకే ఆరు గ్యారెంటీ పథకాలు తెచ్చి పేదరికాన్ని పారద్రోలుతుందని, ఇప్పటికే ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన స్పష్టం చెప్పారు. ఖురేషీ కమ్యునిటికి మౌలాలి గుట్ట దగ్గర కమిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు . మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జీ గా ఉన్న మన మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, 32వ వార్డు ఇంచార్జీ ఫక్రూద్దిన్ ఖురేషీ, అబ్దుల్ రెహమాన్ ఖురేషీ, ఖాజా పాషా ఖురేషీ, ఉస్మాన్ ఖురేషీ, గౌస్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు .




# విద్యార్థుల్లో పోటీత్వం పెరగాలి

## ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు ఆలోచన శక్తి పెరగాలని , కష్టపడుతూ ఆశయం కోసం ముందుకు సాగాలని అప్పుడే జీవితంలో సక్సెస్ ను సాధించుకుంటామని ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన కళాశాల వార్షికోత్సవంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేము మా సోదరులతో కలిసి మా అన్న మన్నె సత్యానారాయణ రెడ్డి ప్రోద్బలంతో ఎంఎస్ఎన్ కంపెనీ ని 2003 లో అతి కొద్ది మందితో స్థాపించమని , నేడు వేల మంది నిరుద్యోగులకు ఉపాధి పొందుతూ ఉద్యోగాలు చేస్తున్నరని అన్నారు. జే పీ ఎన్ సి ఇ కళాశాలకు ఉద్యోగాల విషయములో ఎప్పుడూ సహకారము ఉంటుందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యా సంస్థ స్థాపించి ఎంతో మదిని తీర్చిదిద్దుతున్న కళాశాల చైర్మన్ రవికుమార్ ను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరింత అభివృద్ది చెంది ఈ ప్రాంత విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. కళాశాల యుజిసి అటానమస్ సాధించినందుకు ఎంపి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా చైర్మన్ రవికుమార్ను, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజీవాన్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ శాఖల విభాగాధిపతులు, ఉద్యోగులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.